# ప్రేమలేఖ

''సమయం రాత్రి పది దాటింది...''

ఆనంద్‌కు ఎంత ప్రయత్నించిన నిద్ర రావడం లేదు.

మదిలో అదే తలపు... మదినిండా అదే ఆలోచన... కళ్ళు మూసిన... తెరచిన, అదే రూపం..., ఆ అపురూప లావణ్యరాశిని... ఆ అజంతా శిల్పాన్ని... ఎలా? ఎలా... ప్రేమించడం, నేను ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నాను సరే కాని నన్ను ఆ అమ్మాయి ప్రేమించకూడదు.

నా ప్రేమను ఆ అమ్మాయికి తెల్పి, ఆ కోమలాంగితో నన్ను ప్రేమించేలా చేసుకోవాలి. ఆది ఎలా సాధ్యం... అందుకు నేను ఏం చేయాలి. ఏం చేస్తే ఆ అమ్మాయి నన్ను ప్రేమిస్తుంది. ఇలా తన ఆలోచన సరళి గంట నుంచి సాగుతుంది.

ఆనంద్ ఉద్యోగ రీత్యా ఈ ఊరొచ్చిన తొలిరోజే ఆ అందాల రాశిని.... వీక్షించాడు. రూపానికి తగిన పేరు పద్మకుమారి వహ్ స్వీట్ నేమ్... చూసిన కొద్ది చూడాలని రూపం... పిలిచిన కొద్ది పిలవాలనే పేరు... ఆనంద్ ఈ ఊరొచ్చి వారం అయ్యింది. అప్పటి నుంచి అదే ఆలోచన... ఆవిడని ప్రేమించడం కోసం ఎన్నో దారులు వెతికాడు ఆనంద్...

చివరికి ఓ గుడ్ ఐడియా వచ్చింది... అదే ప్రేమ లేఖ రాయలని, వెంటనే మంచం మీది నుం లేచి కాగితం కలం తీసుకున్నాడు. లేఖ రాయడం అదే తొలిసారి కావడంతో ఎలా రాయాలి? ఏం రాయాలి అన్నది సమస్య ! ఎలాగోలాగు తంటాలుపడి లెటర్ రాసాడు ఆనంద్.

''సమయం ఉదయం ఎనిమిది గంటలు...''

రాత్రి ఎలాగో ఉత్తరం రాయనైతే రాసాను. .. ఆ ఉత్తరాన్ని ఆవిడకి వంపడం ఎలా అని ఓ నిమిషం యోచించాడు ఆనంద్. ఇంతలో వాళ్ళ ప్రక్క పోర్షన్ వాళ్ళబ్బాయి పదేళ్ళ రాజు కనిపించాడు.

తన సమస్యకు పరిష్కారం దొరికిందనుకుని వెంటనే ఆ అబ్బాయిని పిల్చి ఈ లెటర్ ఎదురింటి పద్మకుమారి గారికి నేనిచ్చానని చెప్పమన్నాడు ఆనంద్. ఆ అబ్బాయి లెటర్ తీసుకుని ఎదురింట్లోకి నడిచాడు.

మరునటి రోజు ఉదయం ఓ యాభై ఏళ్ళ వృద్ధురాలు ఆనంద్ గదిలోకి వస్తూ... ఆనంద్ గారంటే మీరేనాండి అంది...

'అవునండి, ఇంతకు మీరెవరు?...' అన్నాడు ఆనంద్.



''నా పేరు పద్మకుమారి.... నిన్న మీరు నాకు రాసిన లవ్‌లెటర్ చదివాను. ఇన్నాళ్ళు మీలాంటి ప్రేమికుడు నాకు దొరకక పెళ్ళి కావడానికి నాకు కాస్త లేట్ అయ్యింది.

మీరు నన్ను మనస్పూర్తిగా ప్రేమిస్తున్నానని... పెళ్ళి కూడ చేసుకుంటానని రాసారు. నేను మిమ్మల్ని కూడ మనస్పూర్తిగా ప్రేమిస్తున్నాను.

ఇహ పెళ్ళి విషయానికొస్తే నా పక్షాన ఎటువంటి అభ్యంతరంకాని అడ్డంకులు కాని లేవు... ఎక్కడ, ఎప్పుడు నువ్వు పెళ్ళి చేసుకుంటానన్న నేను రావడానికి రడీ....'' అంది ఆ యాభై ఏళ్ళ ప్రేమికురాలు.

''ఆనంద్ మొమునిండా చెమటలు పట్టాయి. పద్మకుమారి మీ పేరా? మరి ఆ అమ్మాయి పేరు?...'' ఆనంద్ గొంతు బొంగురుగా విన్పించింది. ఈ వీధిలో పద్మకుమారి అన్న పేరు నాకు తప్ప మరెవరికి లేదు అంది ఆవిడ.

ఆ మాటలు విన్న ఆనంద్, పిచ్చెక్కినట్టు... కేకలు వేస్తు, జుట్టు పీక్కోసాగాడు.

తెల్లారెసరికి ఆ గది కాలి చేసి, ఆ వీధి విడిచి వెళ్ళిపోయాడు ఆనంద్, ఆనంద్ తన జీవితంలో రాసిన మొదటి... చివరి ప్రేమలేఖ అదే...తొలి లేఖే బెడిసి కొట్టడంతో జీవితంలో ఎప్పుడు... ఎక్కడ... ఎవరికి ప్రేమలేఖ కాదు చివరికి మాములు ఉత్తరం కూడ రాయడం మానేసాడు ఆనంద్.

-కంబకృష్ణమూర్తి